## 20 వ శతాబ్ది

# విశ్వ సాహిత్య విమర్శ

20వ శతాబ్దాన్ని ప్రభావితం చేసిన
కొందరు ప్రసిద్ధ ప్రపంచసాహిత్య విమర్శకులు
**ఆకాశవాణి 'శతాబ్ది' ప్రసంగ పరంపర**

**డాక్టర్ జి.వి. సుబ్రహ్మణ్యం**

**జీవియస్ సాహితీ కళాపీఠం**
**హైదరాబాదు - 500 044**

**20va Sataabdi Viswa Saahitys Vimarsa**
**(20th Century Literary Criticism)**
Radio Talks by. **G.V. Subrahmanyam**
(Central Sahitya Akademi Award Winner)

(c) Author

First Edition : September 1999

Copies : 1000

Price : Rs. 40/-

Cover Design : **Sri Seela Verraju**

publishers :
**G.V.S. Sahiti Kala Peetham**
"Srivani " 1-8-702/105, Nallakunta
Hyderabad - 500 044
Ph: 7633275

Copies available with

**1. Visalandhra Book House**
4-1-435, Vigyana Bhavan, Bank Street
Hyderabad - 500 001, and other Branches

**2. Navodaya Book Sellers**
in Front of Arya Samaj, Kothi, Hyderabad

Composed and Printed at :
**Sri Datta Sai Graphics**
Hyderabad - 500 044.
Ph: 7633275, 3020719

ప్రేమావతారులు

**భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి**

పాదపద్మాలకు

భక్తితో

అంకితం

# ఆత్మీయ స్పందన

డాక్టర్. జె. బాపురెడ్డి

సాయిసుదార్చిత శ్రీరా
మాయణ పారాయణమున మత్తిల్లిన జీ
వీయస్ కోకిల పాడెను
వేయి వసంతాల తెలుగు వినని పదమ్ముల్

జీవియస్ అనగానే
జీవి సుబ్రహ్మణ్యము జీన్యస్ అని వి
ద్యావేత్త లందరును సం
భావించి ప్రశంస లిడుట బహుధా కంటిన్.

నీ వొక భూరిభూరుహము; నేలను వీడక మట్టిలోన నీ
జీవనమూల ధాతువుల చేవకు పీఠము వేసి, నల్దిశల్
నీ వరభావశాఖలు వినీలవిహాయస మంట సాదగా
వేవెలు గొప్పు సుందర వివేకకృతుల్ విరబూచె వాటిపై.

ఎప్పుడు చూతువో జగతి నెల్లెడ వెల్వడు క్రొత్తరీతులన్
ఎప్పుడు వ్రాతువో విబుధు లెల్లరు మెచ్చు ననేకగ్రంథముల్
త్రిప్పవు నీ స్వతంత్రపథదృష్టిని సృష్టిరహస్సునుండి, నీ
వెప్పుడు ఉద్గమించి కవివే యనిపింతు వనంతకాంతితో.

ఎన్నో వాదము లెన్నొ వర్గము ల వెన్నెన్నో వివాదమ్ము లిం
కెన్నెన్నో విపరీతధోరణులు సాహిత్యోద్యమాల్ వచ్చిపో
తున్నన్ వీచికలట్లు, నీవు సమదృక్ ద్యోసత్యతత్త్వమ్ముతో
చెన్నారన్ గుణదోష పార్శ్వముల విశ్లేషించినా వన్నిటన్.

ప్రక్రియ లన్నిటిలోన ప
రాక్రమమును చూపినావు రాజితరచనా
చక్రము త్రిప్పుచు, అందున్
చక్రివి ఆధునిక విమర్శరణభూమిన్.
('ఆత్మీయరాగాలు' కవితాసంకలనం నుండి)

# ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారి సంగ్రహపరిచయం

| | | |
|---|---|---|
| జననం | : | 1935 సెప్టెంబరు 10వ తేది. |
| తల్లిదండ్రులు | : | శ్రీమతి సరస్వతమ్మ : శ్రీగూడ వీర రాఘవయ్య. |
| విద్యార్హతలు | : | ఏం.ఏ., తెలుగు (ఉస్మానియా) (1975) ప్రథములలో ప్రథముడు. పిహెచ్.డి., తెలుగు (ఉస్మానియా) 1969 |
| ఉద్యోగం | : | ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లెక్చరరుగా, రీడరుగా, (1958 – 1979).<br>హైదరాబాదు కేంద్ర విశ్వవిద్యాలయంలో రీడరుగా, ఆచార్యునిగా (1979 – 1995).<br>అతిథి ఆచార్యునిగా (1995 –1998).<br>యు.జి.సి. ఎమెరిటస్ స్కాలర్‌గా 1998 మే 1 వ తేదీ నుండి. |
| పదవులు | : | ఆంధ్రశాఖాధ్యాక్షులు – హైదరాబాదు విశ్వవిద్యాలయం – హ్యూమానిటీస్ స్కూల్ డీన్; ఇ.సి. మెంబరు (హై.వి). |
| ప్రస్తుత వ్యాపకం | : | కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా సంఘ సభ్యుడు;<br>తిరుమల తిరుపతి దేవస్థానం వారి కవిత్రయ మహా భారత వ్యాఖ్యానం ప్రాజెక్టులో సంపాదకుడు;<br>జీవియస్ సాహితీ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు. |

## బహుమతులు : పురస్కారాలు

| | | |
|---|---|---|
| 1959–60 | : | 'వీరరసం' గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సామిత్య అకాడమీ బహుమతి. |
| 1973–83 | : | మహావక్త; ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. |

| | | |
|---|---|---|
| 1982–83 | : | మహోవక్త; ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. |
| 1982–83 | : | 'రసోల్లాసం' గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం. |
| 1986 | : | 'ఆంధ్ర సాహిత్య విమర్శ: ఆంగ్లప్రభావం' గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం. |
| 1987 | : | పైడిపాటి సాహితీ పురస్కారం. |
| 1990–91 | : | తెలుగు విశ్వవిద్యాలయంవారు ఉత్తమ పరిశోధకునికి ఇచ్చే కీ.శే. తిక్కవరపు రామిరెడ్డి ధర్మనిధి పురస్కారం. |
| 1991 | : | తెలుగు విశ్వవిద్యాలయం వారు స్థాపనదినోత్సవం సందర్భంగా ఉత్తమ విమర్శకుని కిచ్చే పురస్కారం. |
| 1991–92 | : | కమలాకర చారిటబుల్ ట్రస్టువారు ఉత్తమ విద్యాంసుని కిచ్చే సర్వేపల్లి రాధాకృష్ణ పురస్కారం. |
| 1992–93 | : | వాసవి ఆర్ట్ థియేటర్స్ వారు ఉత్తమ సాహితీ విమర్శకుని కిచ్చే నవరత్న పురస్కారం. |
| 1994 | : | వుండేల విజ్ఞాన కళాపీఠంవారు ఉత్తమ సాహితీ విద్వాంసుని కిచ్చే వుండేల సాహితీ పురస్కారం (మొట్టమొదటిది). |
| 1994 | : | కళాకౌముదివారు ఉత్తమ సాహితీ వేత్తకందించే కళాకౌముది సాహిత్య పురస్కారం. |
| 1996 | : | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఉత్తమ విద్వాంసునికి అందించే ఉగాది పురస్కారం. |
| 1996 | : | రసమయి రజతోత్సవాలలో డా॥ దేవులపల్లి రామానుజ రావు పురస్కారం. |
| 1998 | : | వాసవి ఆర్ట్ థియేటర్స్ వారి నీలా జంగయ్య సాహితీ పురస్కారం. |
| 1998 | : | యువభారతి వారు ఉత్తమ సాహితీ మూర్తి కిచ్చే డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి పురస్కారం. |

## పరిశోధన పర్యవేక్షకత్వం

పిహెచ్.డి., పట్టాలు పొందిన విద్వాంసులు : 20

ఎం.ఫిల్., పట్టాలు పొందిన విద్వాంసులు : 43

## రచనలు

1. వీర రసంము (ఆంధ్ర సారస్వతము) – (1961)
   (1960లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి పొందిన గ్రంథం)
2. తిరుపతి వేంకట కవుల కావ్య సమీక్ష (రచన. 1962; ప్రచురణ 1995)
3. సారస్వత సౌరభము (సాహిత్య వ్యాస సంపుటి) – (1970)
4. ప్రథమాంధ్ర మహాపురాణము – ప్రబంధ కథామూలము – (1973) (పిహెచ్.డి., సిద్ధాంత వ్యాసము)
5. నవ్యాలోకము (సాహిత్య వ్యాస సంపుటి) – (1973)
6. పిల్లలమఱ్ఱి పినవీరభద్ర కవి కృతులు – సమీక్ష – (1973)
7. శ్రీనాథుని కవితా వైభవము – (1974)
8. పురాణ వాఙ్మయము – (1974 మరియు 1975)
9. తిరుపతి వేంకటకవుల కవితా వైభవము (1977)
10. రసోల్లాసము (సాహిత్య వ్యాస సంపుటి) (1980)
    (ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి 1983 సం॥ ఉత్తమ సాహిత్య విమర్శ పురస్కారం పొందిన గ్రంథం)
11. రామకథ : సాయిసుధ – (1982); (1995)
12. అభినవలోచనం (సాహిత్య వ్యాస సంపుటి) – (1983)
13. ఆంధ్ర సాహిత్య విమర్శ – ఆంగ్ల ప్రభావం – (1983) – (1996)
    (1986 కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన గ్రంథం)

14. అక్షరాల ఆలోచనలు (సాహిత్య వ్యాస సంపుటి) – (1985)
15. కలంతో కాలమ్ (ప్రతికా వ్యాస సంపుటి) – (1990)
16. సాహిత్యచరిత్రలో చర్చనీయాంశాలు (పత్రికా వ్యాససంపుటి) – (1991)
17. జీవియస్ వ్యాసాలు (సాహితీ వ్యాసాలు) – (1993)
18. కొలమానమ్ (పత్రికా వ్యాసాలు) – (1995)
19. విశ్వనాథ : నవ్య సంప్రదాయం (వ్యాసాలు) – (1995)
20. జీవియస్ రూపకాలు (నాటకాలు నాటికలు) – (1996)
21. జీవియస్ : మధురాద్వైతం (కవితా సంపుటి) – (1996)
22. జీవియస్ నవలలు, కథానికలు – (1996)
23. నవయుగ రత్నాలు (వ్యాస సంపుటి) – (1996)
24. అనుశీలన (వ్యాస సంపుటి) – (1996)
25. జీవియస్ పీఠికలు (వ్యాస సంపుటి) – (1996)
26. ముత్యాల ముచ్చట్లు (వ్యాస సంపుటి) – (1996)
27. ఆంధ్రమహాభారతం : అమృతత్వ సాధనం – (1996)
28. జీవియస్ సాహితీ సమాలోచనం (షష్టిపూర్తి ప్రచురణ) – (1996)
29. చందన (షష్టిపూర్తి అభినందన సంచిక) – (1996)
30. సుశీల కథలు (కథలు) – (1997)
31. శ్రీసత్యసాయిస్తుతి : అష్టోత్తరశతి (కవిత) – (1997)
32. విభావన (వ్యాస సంపుటి) – (1998)
33. 20వ శతాబ్ది విశ్వ సాహిత్య విమర్శ (రేడియోప్రసంగాలు) – 1999

# మనవి

సుప్రసిద్ధ సాహితీ విమర్శకుడు, పరిశోధకుడు, రచయిత, మహావక్త అయిన ఆచార్య జి.వి సుబ్రహ్మణ్యంగారి షష్టిపూర్తి సందర్భంగా 1996 సెప్టెంబరు 10వ తేదీన జీవియస్ సాహితీకళాపీఠం అవతరించింది. ఆ సంస్థ లక్ష్యాలలో ముఖ్యమైనవి: తెలుగు సాహిత్య విమర్శ సమున్నత ప్రమాణాలతో సాగటానికి కావలసిన అవగాహనము ఏర్పరచటం. ప్రపంచభాషాసాహిత్యాలలో వస్తున్న ఆధునిక ధోరణులను అధ్యయనం చేస్తూ భారతీయమైన అస్తిత్వాన్నీ, వ్యక్తిత్వాన్నీ నిలుపగలిగిన కళాశాస్త్రరంగాలలో కృషిచేయటం. తులనాత్మక అధ్యయనానికి దోహదం కలిగించటం ద్వారా తెలుగు సాహిత్యంలో వెలువడే వివిధ ప్రక్రియలకు సైద్ధాంతిక, దార్శనిక, అనుశీలనాత్మక, సామాజిక, చారిత్రక భూమికల అవగాహనము పెంపొందించటం. సమాజానికీ, సాహిత్యానికీ, సాహిత్య విమర్శకూ ఉన్న సంబంధాలను ఆయా కాలాలలో సమీక్షించటం.

ఈ లక్ష్యాలను సాధించటానికై కార్యక్రమాలను రూపొందించటం జరుగుతుంది. వివిధ చర్చలు, సదస్సులు, సమావేశాలు, ప్రచురణలు, సాహితీసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. జీవియస్ జన్మదినోత్సావాన్ని పురస్కరించుకొని, ప్రతియేటా సెప్టెంబరు 10వ తేదీన జీవియస్ సాహితీ పురస్కారాన్ని ఉత్తమ సాహితీ విమర్శకునికి అందించటం జరుగుతుంది. ఆనాడు పదివేల రూపాయల నగదు, ప్రశంసాపత్రం, శాలువాతో పురస్కార గ్రహీతను ఒక సభలో సత్కరిస్తాం.

జీవియస్ సాహితీ పురస్కార గ్రహీతల ఎంపికలో పాటించే మార్గదర్శక సూత్రాలను ఆచార్య జి.వి సుబ్రహ్మణ్యం సాహితీవిమర్శక వ్యక్తిత్వంలోని వివిధ కోణాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించటం జరిగింది అవి–

1. వివిధ ప్రక్రియలలో రచనలు చేసినా సాహితీవిమర్శకులుగా ప్రసిద్ధికెక్కి ఉండాలి. లేదా –

2. ప్రభావ పరిశీలనలోగాని, తులనాత్మక అధ్యయనంలోగాని, ప్రక్రియా పరిశీలన లోగాని గణనీయమైన కృషిచేసి ఉండాలి. లేదా

3. ప్రాచ్య పాశ్చాత్యాలంకార శాస్త్రాలలో గాని, వాటిని తెలుగు సాహిత్యానికి అన్వయించటంలోగాని గుర్తింపు పొందిన  విమర్శచేసి ఉండాలి. లేదా–

4. తెలుగు విమర్శలోని ఏశాఖలోనైనా చైతన్యవంతమైన విమర్శను నిర్వహించి(స్తూ)

5. సాహిత్యవికాస చరిత్రరంగంలో చెప్పుకోదగిన పరిశోధనాత్మక విమర్శచేసి ఉండాలి. లేదా–

6. పత్రికలలో 'లిటరరీ కాలమ్' నిర్వహించి లబ్ధ ప్రతిష్ఠులై ఉండాలి. లేదా–

7. జీవియస్ సాహిత్యంమీద ప్రామాణికవిమర్శ రచించికాని ప్రచురించికాని ఉండాలి. లేదా–

8. వివిధ ప్రక్రియలలో ప్రసిద్ధులై ఉండి, విమర్శకూడా వెలయించినవారై ఉండాలి.

ఇంతవరకు జీవియస్ సాహితీపురస్కారాన్ని అందుకొన్నవారు:ప్రసిద్ధవిమర్శకులు, రచయిత శ్రీ ఆర్.యస్. సుదర్శనంగారు(1996); ప్రముఖ పరిశోధకులు డాక్టర్ కొత్తపల్ల వీరభద్రరావుగారు(1997); ప్రసిద్ధ భాషాసామిత్యవిమర్శకులు డాక్టర్ చేకూరి రామారావుగారు (1998); మహాకవులు, విద్వద్విమర్శకులు డాక్టర్ గుంటూరు శేషేంద్రశర్మగారు (1999).

జీవియస్ సాహితీ కళాపీఠం ప్రథమ ప్రచురణ 'చందన' , అది ఆచార్య జి.వి సుబ్రహ్మణ్యంగారి షష్టిపూర్తి అభినందన సంచిక (1996); ఎన్.సి.సి. గ్రూప్ చైర్మన్ శ్రీ ఎ.వి.యస్. రాజుగారి భక్తి కవితా సంపుపటి 'రామ రసామృతం'(1997) రెండవ ప్రచురణ. 1996–97లో ఆంధ్రభూమి సచిత్రవార పత్రికలో ధారావాహికంగా ప్రచురింపబడిన జీవియస్ 'సుశీల కథలు' 1997లో కళాపీఠం మూడవ ప్రచురణగా వెలువడింది. నాల్గవ ప్రచురణ 'శ్రీసత్యసాయిస్తుతి, అష్టోత్తరశతి' (1997). అయిదవ ప్రచురణ జీవియస్ సాహితీవ్యాససంపుటి 'విభావన(1998). ఈ ప్రచురణ ఆరవది.

ఆకాశవాణిలో 14 మే. 1999 నుండి 20, ఆగష్టు 1999 వరకు వారం వారం ప్రసారమైన 'శతాబ్ది' ప్రసంగపరంపరకు సంబంధించిన 13 ప్రసంగాల సంపుటి ఇది. ప్రచురించటానికి అంగీకరించిన 'ఆకాశవాణి' వారికి కృతజ్ఞతలు.

ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారి 64వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ గ్రంథాన్ని వెలువరించటానికి అంగీకరించినందుకు వారికి ధన్యవాదాలు.

ముఖచిత్రకారులు సాహితీబంధువులు శ్రీ శీలా వీర్రాజుగారికి, ఈ రేడియో ప్రసంగా లను ప్రచురించాలని ప్రోత్సహించిన శ్రీయుతులు డాక్టర్ ముదిగొండ వీరభద్రయ్య గారికి, డాక్టర్ సి.మృణాళిని గారికి, డా.వెలుదండ నిత్యానందరావుగారిక, శ్రీమతి డి. మీనాకుమారిగారికి నమోవాకాలు. అభిమానంతో అందంగా ముద్రించిన శ్రీదత్తసాయి గ్రాఫిక్స్ వారికి అభివందనాలు!

హైదరాబాదు.

10.9.1999 **జీవియస్ సాహితీ కళాపీఠం**

# ఈ శతాబ్ది విశ్వవిమర్శ విపంచి

ఒక్కోసారి అదృష్టం చెప్పాపెట్టకుండా వచ్చి తలుపుతడుతుందంటారు. ఆమాట నిజమైట్లయింది. మొన్న మార్చిలో ఒకనాడు మిత్రులు శ్రీ సుధామగారు ఫోను చేశారు. వారు హైదరాబాదు ఆకాశవాణికేంద్రంలో కార్యక్రమ నిర్వాహకులు. 20వ శతాబ్ది ముగుస్తున్న సందర్భంలో ఈ శతాబ్దిలో అన్ని రంగాల్లో జరిగిన ప్రగతిని సమీక్షింపజేయాలనే ఆలోచనతో శతాబ్ది అనే ఒక కార్యక్రమాన్ని ఆకాశవాణిలో రూపకల్పనం చేశారు. వివిధ రంగాలలో ఈ శతాబ్దిని ప్రభావితం చేసిన మహనీయులను స్మరించే కార్యక్రమ కదంబానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమ భావనలో కూడా సృజనాత్మకతను ప్రదర్శించారు. రాజకీయ, సామాజిక, ఆర్థికరంగాలలో, తాత్త్విక సాహిత్యరంగాలలో ఈ శతాబ్దిని ప్రపంచవ్యాప్తంగా ప్రభావితం చేసిన ప్రతిభామూర్తులమీద ప్రసంగపరంపరలను ప్రసారం చేయటం ప్రారంభించారు. అవి శ్రోతలను బాగా ఆకర్షించాయి కూడా!

"మాస్టారూ! 'ఈ శతాబ్ది' కార్యక్రమంలో భాగంగా '20వ శతాబ్దాన్ని ప్రభావితం చేసిన కొందరు ప్రపంచ ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు' అనే అంశం మీద ప్రసంగపరంపరను ప్రారంభిద్దామనుకుంటున్నాం. అందులో 13 ప్రసంగా లుండాలి. వారాని కొకసారి ప్రతిశుక్రవారం రాత్రి 8.30 గం.ల నుండి దాదాపు 13 లేక 14 నిమిషాలపాటు ప్రతి ప్రసంగం ప్రసారమౌతుంది. మేలో మొదలు పెడదామనుకుంటున్నాం. ఆ ప్రసంగపరంపరను మీరు నిర్వహిస్తే బాగుంటుందని అనుకున్నాం. మీరు అంగీకరించాలి" అని ఆప్యాయతతో రంగరించిన మిత్రవాక్యం ఫోనులో వినపడింది శ్రీసుధామ మితహిత సత్యభాషి. సామాన్యంగా వారడిగితే ఎవరూ కాదనలేరు. అందువల్ల 'సరే' అందామని మాట నాల్కచివరిదాకా వచ్చింది. కాని, ఒక్కసారి ఆగిపోయి, అనుమానంగా వారితో ఇలా అన్నాను. "నేను సాహిత్యవిమర్శకుడినని మీరు గుర్తించి ఈ ప్రసంగపరంపర నిర్వహించే బాధ్యత నాకు అప్పగించటానికి సంకల్పించినందు సంతోషమే కాని, మీరు నన్ను ప్రపంచ

సాహితీ విమర్శకులను గురించి మాట్లాడమంటున్నారు. తెలుగు సాహిత్యవిమర్శకులను గురించంటే కొద్దోగొప్పో చెప్పగలనేమోకాని ప్రపంచసాహితీవిమర్శకులను గురించి మాట్లాడటం నాకు సాహసమే అవుతుంది. ఆ ప్రసంగపరంపరకు తగిన అధికారం నా కున్నదని నేను అనుకోవటం లేదు. ఎవరైనా తెలుగులో చెప్పగల ఆంగ్లాచార్యుడిని ఎన్నుకోవటం మంచిదేమో!" అని సూచించాను. దానికి ఆయన వెంటనే సమాధానం చెప్పారు – "ఆలోచించాం మాస్టారూ! – బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాం. 'ఆంధ్రసాహిత్యవిమర్శపై ఆంగ్లప్రభావం గ్రంథరచయితలు, ఆ అంశంమీద కేంద్ర సాహిత్యఅకాడమీ పురస్కారాన్ని పొందినవారు మీరే ఈ ప్రసంగాలకు తగినవారని నిశ్చయించాం. ఇక మీరు ఒప్పుకోక తప్పదు. త్వరలో ఆ మేరకు ఆహ్వానం పంపుతాను. మీ వ్యాసపరంపరకు సంబంధించిన ప్రణాళిక ముందుగా పంపితే సంతోషిస్తాం" అన్నారు.

శక్తి చాలదని బుద్ధి హెచ్చరించింది. వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని మనస్సు తొందరపెట్టింది. ఎక్కడ బలమైన సంకల్పం ఉంటుందో అక్కడ దారి దొరుకుతుంది అని ధైర్యంచెప్పింది నా ఉత్సాహం. నలిగిన బాటను కాస్త చదును చేసుకొంటే చాలు బండి నడుస్తుం దనిపించింది. సాహసించి సంతోషంగా సరే అన్నాను. ఆ ఒక్కమాట ఈ మాటలమూటకు మూలమై గాలిలో ఎగిరి, చివరకు ఈ గ్రంథంగా నేలమీద వాలింది. ఆకాశవాణి వినిపించిన అక్షరవాణి ఇది!

రేడియో ప్రసంగాలు కాలానికి బందీలు. పరుగెత్తుతూ పాలు తాగుతున్నట్లుంటాయి. ఒక్కొక్కప్రసంగం 13 నిమిషాల నిడివిలో ఇమడాలి. అటువంటి 13 ప్రసంగాలలో చెప్పదలచుకున్నదంతా ముగియాలి. గడతో తీగమీద నడిచే దొమ్మరినాట్యం రేడియోప్రసంగం. వింటుంటే విషయం ప్రసన్నం కావాలి. విన్నకొద్దీ వినాలని అనిపించాలి, వినేవాడికి ఏదో కొంత వింత కనిపించాలి. చప్పున అర్థం కావాలి, కాని, చప్పగా ఉండకూడదు. మాటలు అర్థాలనే కాక అభినయాన్ని కూడా ఆవిష్కరించాలి. ప్రసంగం శ్రోతను మందమలయానిలంలా స్పృశించాలి. సుగంధపరిమళంలా అంతరాంతరాలను, ఉల్లాసపరచాలి. తాత్పర్యం ఒక అనుభూతిగా మిగిలిపోవాలి. ఇదంతా కొద్దిక్షణాలలో జరిగిపోవాలి. రేడియోప్రసంగాన్ని ఒకప్రక్రియగా భావిస్తే దానికీ ఒక కళాభివ్యక్తి ఉంటుంది. లేకపోతే లేదు. కాగా,

విమర్శనుగురించి ప్రసంగం చేస్తే అది ఒక కథలా, కవితా ఖండంలా కుదరటం కష్టసాధ్యం. మేధను వికసింపజేసే విమర్శ మనసులను రంజింపజేయటం అంత సులభం కాదు. అయినా మేధతోపాటు మనసును రంజింపజేసే లక్షణం విమర్శకు కల్పించటమే నిజమైన విమర్శ స్వభావం. ఇలా మాటలు చెప్పటం తేలికే గాని, అలా వాటిని చేతలలో నిరూపించటం కష్టం. అటువంటి కష్టమైన పనికి పూనుకునేందుకు తప్పలేదు మరి!

కథను రంగాలుగా మలచుకొనే నాటకకర్తలాగా, శతాబ్దాన్ని ప్రభావితం చేసిన ప్రపంచ ప్రసిద్ధులైన విమర్శకులను గురించిన విషయసర్వస్వాన్ని పదమూడు నిమిషాల పదమూడు ప్రసంగఖండికలుగా విభజించుకోవటం ఎవరైనా ఎదుర్కొనే మొదటిసమస్య. విశ్లేషణ – చెప్పే విషయంమీద ఎంత ఆధారపడి ఉంటుందో చెప్పేవిధానంమీద కూడా అంత ఆధారపడి ఉంటుంది. 20వ శతాబ్ది సాహిత్యవిమర్శ స్వరూపస్వభావాలను పరిగణనలోకి తీసికొంటే తప్ప చెప్పే విషయం, విధానం ఒక సూత్రానికి ఒదగవు. అందువల్ల మొదటి ప్రసంగంలో ఈ శతాబ్ది విమర్శ స్వరూప స్వభావాలను వివేచించాను.

దానివలన తేలిన ముఖ్యమైన అంశమేమంటే – ఈ శతాబ్దిని ప్రభావితం చేసిన విమర్శకులను గురించి చర్చించేటప్పుడు ఆరు రకాలైన ముఖ్యాంశాలను పరిగణనలోకి తీసికోవాలని. అవి–

1. సాహిత్యాన్ని సాహిత్య ప్రమాణాలతోనే అనుశీలించే వినూత్న విమర్శపద్ధతులను ప్రతిపాదించిన విమర్శకులను ప్రధానంగా పరిచయంచేయటం.
2. సాహిత్యాన్ని సాహిత్యేతర ప్రమాణాలతో సమీక్షించే విమర్శపద్ధతులను రూపొందించిన విమర్శకుల కృషిని సమీక్షించటం.
3. ఉద్యమాలు రూపొందించిన సిద్ధాంతాలకు అనుగుణంగా విమర్శసూత్రం పరిణామం చెందిన వైఖరులు నిరూపించటం.
4. వ్యష్టిగా విమర్శకులు, ఉద్యమంలో సమష్టిగా విమర్శకులు నిర్వహించే పాత్రలను స్పష్టీకరించటం.
5. శతాబ్దిని పూర్తిగా కొందరు, పాక్షికంగా కొందరు విమర్శకులు ప్రభావితం చేసినట్లు గుర్తించటం.

6. ఈశతాబ్దిలో పుట్టి, కొన్నాళ్ళు బట్టకట్టి మధ్యలో అంతరించిపోయినవీ, మరొక విమర్శ చైతన్యంలో అంతర్భవించినవీ అయిన విమర్శ చైతన్యాలను పేర్కొని వదలటం.

ఈ ప్రసంగపరంపరకు ప్రణాళికను సిద్ధంచేసుకోవటంలో ప్రాతిపదికలుగా నిలచేవి ఈ ఆరుఅంశాలు. కొంత 20వ శతాబ్ది ప్రపంచ విమర్శచైతన్యాన్ని సమీక్షించటానికి ప్రాథమిక వివేచన ప్రాతిపదిక లివే అని నేను భావించా నన్నమాట! విషయసూచికలోని ప్రసంగ శీర్షికల వరుసకుగమనిస్తే ఈ విషయం తేటతెలమవుతుంది.

ఈ శతాబ్దిని ప్రభావితం చేసిన ప్రపంచ సాహిత్య విమర్శకులుగా ఆరుగురిని గుర్తించి వారి విమర్శవ్యక్తిత్వాలను, అవి ప్రసరించిన ప్రభావాలను వివరించటం జరిగింది ఆ సాహితీవిమర్శకులు - 1. టి.యస్.ఎలియట్ 2. ఐ.ఏ. రిచర్డ్స్ 3. ఎఫ్.ఆర్. లీవిస్ 4. నార్త్‌రోప్ ఫ్రై 5. రవీంద్రుడు 6. శ్రీ అరవిందయోగి అంటే - ఉపక్రమణికగా ఉన్న మొదటి ప్రసంగం కాక మిగిలిన 12 ప్రసంగాలలో సగపాలు ప్రసిద్ధప్రపంచ సాహితీవిమర్శకుల వ్యక్తిత్వాలను, ప్రభావాలను వివేచించటానికి కేటాయించటమైన దన్నమాట.

ఇక మిగిలిన ఆరుప్రసంగాలలో - మూడు, సాహిత్యేతర ప్రమాణాలతో సాహిత్యాన్ని విలువకట్టే మనస్తత్త్వశాస్త్ర, మార్క్సిస్టు విమర్శ ఉద్యమాలకోసం విశేషించి వినియోగించబడ్డాయి. సాహిత్యసిద్ధాంతాలలో ప్రపంచాన్ని ఉర్రూతలూపిన, ఊపుతున్న ప్రతీకవాదోద్యమానికి ఒక వ్యాసం కేటాయించబడింది. ఈ శతాబ్ది చరమపాదంలో తలెత్తి తమ ప్రభావాన్ని వచ్చే శతాబ్దంలో నిరూపించుకొనే విమర్శపద్ధతులను చివరిప్రసంగంలో పేర్కొనటం జరిగింది. ఈ విధమైన ప్రసంగవిభాగ ప్రణాళికలో ప్రాధాన్య వివక్షనుబట్టి ప్రసంగాలను సంఖ్యానిష్పత్తి సముచితంగా కుదిరిందని నేను విశ్వసిస్తున్నాను. ఈ అంశంమీద నేను చేసిన విభాగం విమర్శవికాసచరిత్రకు ఒకచక్కని ప్రాతిపదికనందించ గలదని నమ్ముతున్నాను.

విషయవిభాగం చేసికొన్నా, ఒక్కొక్కప్రసంగంలో చెప్పవలసిన అంశాలను గమనిస్తే అవి 13 నిమిషాల పరిధిలో ఒదగటంకూడా కష్టమనిపించింది. నాకు ఆకాశవాణివారు ఇచ్చిన అంశం కొండంతది. ఆ కొండను చిన్ని అద్దంలో చూపినట్లు ప్రసంగాలను నడపవలసివచ్చింది. ప్రసంగంలో ముఖ్యవస్తువు ప్రభావపరిశీలనం. ప్రభావితంచేసిన

విమర్శవ్యక్తిత్వాన్ని, నూతనత్వాన్ని, ప్రభావంచేయగలశక్తిని ప్రసంగంలో మొదట నిరూపించాలి. అటుపైన ఆ విమర్శ తరువాతి విమర్శకులమీద వేసిన ప్రభావాన్ని పరిశీలించాలి. ప్రభావక్రమంలో కనపడే పరిణామాన్నీ, వైవిధ్యాన్నీ, ప్రత్యేకతలనూ వివేచించాలి. చివరకు ప్రభావబలాబలాలను నిగ్గుతేల్చాలి. అంతస్సూత్రంగా ఆ విమర్శపద్ధతి పుట్టు పూర్వోత్తరాలనూ, వికాసదశలనూ, ఉంటే – క్షీణదశలనూ వివేచించాలి. ఈ అంశాలన్నింటినీ ప్రతిప్రసంగంలోనూ చిత్రించాలి. చిత్రిస్తే ఒక్కొక్క ప్రసంగం దాదాపు అరగంటసేపు పట్టవచ్చు. అట్లని ఒకప్రసంగాన్నే – అంటే ఒక అంశాన్నే–కొన్నిభాగాలుగా మార్చి ప్రణాళికను విస్తరించటానికి వీలులేదు. ఈ పరిమితులలో ఈ పరిధులలో ప్రసంగాలను రూపొందించుకోవలసివచ్చింది పైన చెప్పిన అంశాలలో మొదటిఅంశానికి – అంటే ప్రభావం చేసిన విమర్శ వ్యక్తిత్వ, నూతనత్వ, ప్రభావశక్తులను పేర్కొనే వైఖరికి ప్రాధాన్యం ఇచ్చి మిగతావాటిని యథావకాశంగా స్పృశించటం జరిగింది. కాలం కలాన్ని గళాన్ని శాసించే రేడియో ప్రసంగ విన్యాసంలో ఈ పరిమితి సహజనియతి. సహృదయులు ఈదృష్టితో ఈ ప్రసంగాలను సమీక్షించాలని మనవిచేస్తున్నాను.

ఈ ప్రసంగవ్యాసాలలో ప్రస్తావించబడిన అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించిన గ్రంథాలను, వాటి రచయితలను ఉపయుక్తగ్రంథసూచిలో పేర్కొన్నాను. ఆయాగ్రంథకర్తల దృక్పథాలతో, అభిప్రాయాలతో నేను ఏకీభవించినచోట్లున్నాయి; భేదించిన చోట్లూ ఉన్నాయి. ఈ రెండురకాల అభిప్రాయాలకూ ప్రాతిపదికలైన సామగ్రులూ, సమన్వయాలూ ఆగ్రంథాలు నాకు అందించాయి. సామాగ్రిని తీసికొని నేను సమన్వయం సాధించిన చోట్లున్నాయి. సమన్వయాలను సేకరించి నా విశ్లేషణ కనుగుణంగా వాటిని పొందుపరచుకొన్నచోట్లూ కొన్ని ఉన్నాయి. చాలవరకు అన్వయంనాదిగా, సామగ్రి సేకరించిందిగా ఈ ప్రసంగాల్లో గుర్తించటం సులభం మొత్తం వ్యాసాలలో – 20వ శతాబ్ది సాహిత్యవిమర్శ వికాసంమీద భారతీయ లేదా ప్రాచ్యసాహిత్యదర్శనాల ప్రభావం ప్రబలంగా ఉన్నదనీ, ఆ ప్రభావంతో వెలసిన సాహిత్య సిద్ధాంతాలే సాహిత్యేతరసిద్ధాంతాలకంటె బలంగా ఉన్నాయనీ, భవిష్యత్తులో వికాసదశలను విస్తరించేవిగా ఉన్నాయనీ చెప్పే మౌలికమైన దృక్పథం

ప్రసంగపరంపరల ప్రధాన సమన్వయసూత్రంగా ప్రవర్తిల్లింది. అందువల్ల – ఏ ప్రసంగాని కా ప్రసంగం తనదైన వ్యక్తిత్వంతో ఉంటూనే అంతర్గతిసూత్రాన్ని తనలో సంవదించుకొని ఉండేటట్లుగా ప్రయత్న చేయబడింది. విజ్ఞులు ఈ ప్రయత్నాన్ని గుర్తించప్రార్థన.

వివిధ విమర్శ ప్రస్థానాలను వివేచించవలసి వచ్చినప్పుడు ఆయా పద్ధతులకు చెందిన పారిభాషికపదాలను వాడవలసి వస్తుంది. అవి, ఇంగ్లీషులో ఉండవచ్చు. సంస్కృతంలో ఉండవచ్చు. లేదా వేరే ప్రపంచభాషలలోనైనా ఉండవచ్చు. ఆ పారిభాషికపదాలలోకొన్ని తెలుగులో ప్రాచుర్యం చెంది ఉండటం గమనిస్తాం. మరికొన్ని ఇంకా తెలుగులో తమరూపాలను పుట్టించుకోలేనివికూడా ఉంటాయి. తెలుగురూపాలు ఏర్పడ్డా బహురూపాలుగా కనపడుతూ రూఢిలో ఇంకా కుదురుకోనివి కొన్ని ఉంటాయి. అటువంటప్పుడు ఇంగ్లీషులో సంస్కృతంలో వాటి కున్న పారిభాషికపదాలనే సరాసరి వాడాను. మరికొన్ని చోట్ల ఇంగ్లీషులోని పారిభాషికపదాలను వాడినా, వాటికి నాకు నచ్చిన తెలుగు రూపాల నిస్తూ, వాటికి ఇంగ్లీషు రూపాలపు కూడా నేటి తెలుగు శ్రోతలను దృష్టిలో పెట్టుకొని వాడాను. ఇవి పునరక్తి దోషాలు కావని నమ్ముతున్నాను.

ఇక ఇతరభాషలలో – ముఖ్యంగా ఇంగ్లీషు, సంస్కృతంభాషల్లో – ఉన్న కొటేషన్లను అక్కడక్కడ ఉట్టంకించాను. అందువలన వక్తయొక్క అభిప్రాయం సూటిగా వ్యక్తమౌతుందనీ, కాలం కలసివస్తుందనీ భావించాను. అయినా, అవసరమున్నచోట ఆ కొటేషన్లలోని తాత్పర్యాన్ని ప్రసంగంలో ప్రసన్నం చేశాను. పాశ్చాత్య విమర్శకుల పేర్లను కొన్నింటినీ ఇంగ్లీషులోనే ఇచ్చాను. ఈ పద్ధతివలన ప్రసంగభాష, లిపి, తిలతండులన్యాయంగా ఉన్నదని కొందరు భావించవచ్చు. ఈ రోజుల్లో శ్రోతలకు సూటిగా సరళంగా ప్రసంగతాత్పర్యం వ్యక్తం కావటానికి, communicate కావటానికి ఈ పద్ధతి ఉపయోగపడుతుందని నేను భావించి అలా చేశాను.

'శతాబ్ది' స్వరమేళలో విమర్శవీణపై వినిపించిన ఈ అక్షరగీతాన్ని అంకితంగా అందుకొన్న ప్రేమావతారులు భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబావారి దివ్యచరణాలకు శరణాంజలి!

'ఆత్మీయరాగాలు' లో 'సృజనకీర్తికి షష్టిపూర్తి' అనే శీర్షికతో స్నేహమధురంగా వ్రాసిన పద్యాలలోనుండి కొన్నింటినీ 'ఆత్మీయస్పందన'గా ఈ గ్రంథంలో ప్రచురించుకోవటానికి దయతో అంగీకరించిన మాన్యులు డాక్టర్ జె.బాపురెడ్డిగారికి హార్దిక నమోవాకాలు!

ఈ ప్రసంగపరంపరను సంకల్పించి నాచేత నిర్వహింపచేసి, ప్రసారంచేసి, ఈ గ్రంథరూపంగా ప్రచురించటానికి అనుమతించిన ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం డైరెక్టరుగారు శ్రీమతి దుర్గాభాస్కర్‌గారికి, మిగిలిన కార్యక్రమ నిర్వాహకులకు, విశేషించి మిత్రులు శ్రీ సుధామగారికి కృతజ్ఞతాభివందనాలు.

'ప్రమాదో ధీమాతా మపి' ఎక్కడైనా పొరపాట్లు దొరలి ఉండవచ్చు. సహృదయులు మన్నించి ఆదరించ ప్రార్థన!

హైదరాబాదు.

10.9.1999 **జి.వి సుబ్రహ్మణ్యం**

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఈ శతాబ్ది విమర్శ చైతన్యం | 1 |
| 2. | ఆధునికయుగ ప్రవక్త టి.యస్. ఎలియట్ | 8 |
| 3. | మనస్తత్వశాస్త్ర విమర్శకు మార్గదర్శకుడు ఐ.ఏ.రిచర్డ్స్ | 15 |
| 4. | ఉపాధ్యాయ విమర్శకుడు ఎఫ్.ఆర్.లీవిస్ | 23 |
| 5. | మనోవిశ్లేషణ విమర్శనుండి ప్రాగ్రూప విమర్శదాకా సాగిన ప్రస్థానం | 30 |
| 6. | ప్రాగ్రూప విమర్శ ప్రస్థానాచార్యుడు నార్త్రోప్ ఫ్రై | 37 |
| 7. | మార్క్సిస్టు విమర్శ : సిద్ధాంత ప్రవర్తకులు | 44 |
| 8. | మార్క్సిస్ట్ – నవ్య మార్క్సిస్ట్ విమర్శకులు | 51 |
| 9. | ప్రతీకవాద విమర్శకులు | 58 |
| 10. | పాక్షిక ప్రభావం వేసిన విమర్శ పద్ధతులు | 65 |
| 11. | ప్రాచ్యకళాతత్త్వ ప్రవక్త రవీంద్రుడు | 73 |
| 12. | దార్శనికుడు శ్రీ అరవిందయోగి | 80 |
| 13. | ఈ శతాబ్ది సంధ్యారాగం | 87 |